# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 02.07.2021

## ప్రజలపై భారాలు మోపడం తగదు
# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం మరోమారు వంటగ్యాస్ ధరలను పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపింది. 14 కేజీల గ్యాస్ సిలెండర్‌కు 25 రూపాయలు పెంచడంతో ప్రస్తుతం దీని ధర 887 రూపాయలకు చేరింది. ఇప్పటికే ప్రతిరోజూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల నిత్యావసరాల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. ఈ కష్టకాలంలో గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై భారం వేయడం తగదు. తక్షణమే పెంచిన గ్యాస్ సిలెండర్ ధరలను ఉపసంహరించుకుని ప్రజలపై భారం పడకుండా చూడాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ ధరల పెంపుదల ఉపసంహరణకు కృషి చేయాలని కోరుతున్నది.

కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లు పెద్ద సంఖ్యలో ఇచ్చింది. కానీ గ్యాస్ డికంట్రోల్ చేయడంతో పాటు, సబ్సిడీని నామమాత్రం చేసి వినియోగదారులపై అత్యధిక భారం మోపుతున్నది. ప్రయివేటు రంగంలోని ఆయిల్, గ్యాస్ ఉత్పత్తిదారులకు పన్ను నామమాత్రంచేసి, ప్రభుత్వరంగ కంపెనీలైన ఐఓసీ, హెచ్‌పీ, బీపీఎల్ సంస్థలపై పన్నుశాతం పెంచి వినియోగదారులపై భారం చేస్తున్నది. ప్రయివేటు మరియు ప్రభుత్వరంగంలోని గ్యాస్, ఆయిల్ ఉత్పత్తిదారులపై సమానంగా పన్నులు వేస్తే నేడు ఇంత పెద్ద మొత్తంలో గ్యాస్ ధరలు పెంచాల్సిన అవసరం ఉండేదికాదు. పెద్దలకు రాయితీలు, పేదలకు భారాలు అనే విధానాన్ని కేంద్రం అవలంభిస్తున్నది. 2014లో నరేంద్రమోడి అధికారంలోకి వచ్చినప్పుడు 14 కేజీల సిలెండర్ ధర 400 రూపాయల్లోపు ఉన్నది. సిలెండర్ కొన్న తర్వాత సబ్సిడీ వినియోగదారుడికి బ్యాంకు ఖాతాలో వేస్తామని, గ్యాస్ ధర పెరిగితే సబ్సిడీ కూడా పెంచి ఇస్తామని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నది. ఈ భారాల వల్ల పేదలు, గ్రామీణ ప్రజలు గ్యాస్ వినియోగించుకునే పరిస్థితి లేదు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
**రాష్ట్ర కార్యదర్శి**